క్లుప్తంగా

విరబూసిన బ్రహ్మకమలాలు



కొత్తపల్లిలో విరబూసిన బ్రహ్మకమలాలు

కొత్తపల్లి: గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఉల్లి సురేష్ స్వగృహం వద్ద బ్రహ్మకమలాలు విరబూశాయి. ఒకేసారి 12 బ్రహ్మకమలాలు పూయడంతో గ్రామస్తులు భారీగా తరలివచ్చి వాటిని వీక్షిస్తున్నారు. యువత తమ సెల్‌ఫోన్లతో ఫొటోలు తీసి సెల్ఫీలు దిగుతున్నారు.

సీఎం జగన్‌కు భద్రత పెంచాలి

పిఠాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భద్రత పెంచాలని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత కోరారు. ప్రజల నుంచి జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ఆమె అన్నారు. ప్రజలు దేవుడిలా కొలుచుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌కు పూర్తి స్థాయిలో భద్రత పెంచాలని ఆమె కోరారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.

దాడులతో జగన్ ప్రభంజనాన్ని ఆపలేరు

ప్రజాదరణతో దూసుకుపోతున్న సీఎం వైఎస్ జగన్‌ను, ఆయన ప్రభంజనాన్ని దాడులతో ఆపలేరని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడాల రామకృష్ణ అన్నారు. ఆయన సీఎం వైఎస్ జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆయనకు పూర్తి భద్రత కల్పించాలని ఆయన కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

స్వీప్ లక్ష్యానికి సహకరించాలి



కాండ్రకోటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

పెద్దాపురం: భారత ఎన్నికల సంఘం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నూరు శాతం పోలింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, దీనికి ప్రతీ ఒక్క ఓటరు సహకరించాలని పెద్దాపురం ఎంసీసీ కన్వీనర్, ఎంపీడీఓ జి.ఉషారాణి అన్నారు. స్వీప్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మండలంలోని కాండ్రకోట గ్రామంలో ఆమె ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉషారాణి మాట్లాడుతూ ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. స్వీప్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఎంపీడీఓ అన్నారు. పంచాయతీ కార్యదర్శి బషీర్, వీరబాబు పాల్గొన్నారు.

కాండ్రకోట నూకాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



భక్తుల నుంచి పూజలందుకుంటున్న కాండ్రకోట నూకాలమ్మ

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చు ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి తొలి ఆదివారం భక్తులు పోటెత్తారు. సుమారు 45 రోజుల పాటు నిర్వహించే జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ గవరసాని వీరాస్వామి, ఆలయ ఈఓ తలాటం వెంకట సూర్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలతో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్దాపురం సీఐ రవికుమార్ పర్యవేక్షణలో ఎస్ఐ వెలుగుల సురేష్ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు కల్పించారు. వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాత్రికులకు మజ్జిగ, పాలు పంపిణీ చేశారు.



ఆలయంలో భక్తుల రద్దీ



చేబ్రోలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వాగ లోవరాజు, నాయకులు



పిఠాపురంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏపీ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు రాజు



పిఠాపురంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



వాకతిప్పలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిన్నారావు, మండల అధ్యక్షుడు సుదర్శన్

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన వంగా గీత



పిఠాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గీత



పిఠాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు



వాకతిప్పలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వంగా గీత

పిఠాపురం: రాజ్యాంగ నిర్మాత, అందరికీ ఆదర్శప్రాయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు పతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అన్నారు. పిఠాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. యువత అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిఠాపురం అంబేడ్కర్ సెంటర్లో విగ్రహానికి ఎమ్మెల్యే పెండెం దొరబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేడ్కర్ వంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. రథాలపేట, అగ్రహారంతో పాటు పిఠాపురంలో వివిధ ప్రాంతాలు, పిఠాపురం మండలంలోని గ్రామాలు, గొల్లప్రోలు నగర పంచాయతీ, మండల పరిధిలోని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడాల రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి, గండేపల్లి బాబి, బొజ్జా రామయ్య, పచ్చిమళ్ల అప్పలరాజు, వజ్రపు వీరేష్, బోను దేవ, ఉలవల భూషణం తదితరులు పాల్గొన్నారు.

గోకివాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

గోకివాడలో ఏపీ మాలమహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బలరాజు, ధారా వెంకటరావు ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొల్లప్రోలులో బీజేపీ అధ్యక్షుడు చిట్టా మధు, పిఠాపురంలో బీజేపీ అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, దాట్ల వెంకటసూర్యనారాయణరాజు, గండి కొండలరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.కేశవరావు ఆధ్వర్యంలో, గొల్లప్రోలు నగర పంచాయతీలో కౌన్సిలర్ గంద్రేటి శ్రీరామచంద్రమూర్తి, చేబ్రోలులో జెడ్పీటీసీ వులవకాయల నాగ లోవరాజు, పిఠాపురం పశువుల సంత వద్ద సీఐటీయూ నాయకులు కె. చిన్న, కె.రాజు, కరణం విశ్వనాథం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వాకతిప్పలో..

కొత్తపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ అన్నారు. వాకతిప్ప అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకలలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. కొత్త మూలపేటలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి గ్రామ సర్పంచ్ పెనుమల్లు వెంకట కుమారి, మాజీ సర్పంచ్ వడ్డి నాగమణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కొత్తపల్లి: మండల వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వాకతిప్పలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాయుడు విష్ణు, దాకే నాగమహేశ్వరి, సర్పంచ్ పాలని దొరబాబు, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, దాకే రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దాపురం: అందరికీ ఆదర్శప్రాయుడు భారత రాజ్యాంత నిర్మాత అంబేడ్కర్ అని పలువురు కొనియాడారు. అంబేడ్కర్ 133వ జయంతి ఆదివారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ సెంటర్‌లో...

స్థానిక మున్సిపల్ సెంటర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు, పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, పూల మాల వేసి నివాళులర్పించారు. కొండయ్యపేట దళిత నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కర్, విడదాసరి రాజా, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, లింగం శివ, జాలా దావీదు, పెద్దింటి లక్ష్మణ్, బీపల్లి పండు, పెద్దింటి మరిడయ్య, అంబేడ్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జేఎస్ రామారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, డీటీ భానుకుమార్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఉషారాణి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలోఅంబేడ్కర్ జయంతి నిర్వహించారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనం నుంచి మున్సిపల్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి మున్సిపల్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మాజీ కౌన్సిలర్ కూని రెడ్డి అరుణ, సీఐటీయూ నాయకులు నీలపాల సూరిబాబు, డి.క్రాంతికుమార్, సిరిపురపు శ్రీనివాస్, దాడి బేబీ, కె.అప్పన్న, డి.సత్యన్నారాయణ, మహాపాతిన రాంబాబు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి



సామర్లకోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దొరబాబు, చైర్‌పర్సన్ తదితరులు

సామర్లకోట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. అంబేడ్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక బ్రౌన్‌పేట, కొత్తపేట, కోట్లమ్మ చెరువు, సీతారామకాలనీ, కోదండరామపురం, తెలుకులపుంత, పెన్షన్‌లైన్, బలుసులపేట 12 వార్డు, బలుసులపేట 13వ వార్డులలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలల్లో ఉమ్మడి రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ చాంబర్ మాజీ అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్యదొర, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, కౌన్సిలర్లు రెడ్డి లోవకుమారి, పాలిక కుసుమ, మంత్రి శేషారావు, పిట్టా సత్యనారాయణ, కానేటి రాజేశ్వరీ, వారా పాప, నేతల హరిబాబు, మిరియాల మేరీ, గుబ్బల సత్యనారాయణ, కరణం రాజ్‌కుమార్, పాగా సురేష్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి నరేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మద్దాలి శ్రీను, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలు నేతల వెంకటలక్ష్మి, జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.13వ వార్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద పేదలకు వస్త్రదానం, పాదరక్షలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్‌డీ శ్యామ్‌సుందర్‌లు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహానికి కమిషనర్ జె.రామారావు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలోను, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలోను స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బి.శివప్రసాద్, సీనియర్ సెక్షన్ ఇంజినీరు రవికాంత్, ఎస్ఎస్ బి.శ్రీధర్, ఆర్‌పీఎఫ్ ఎస్సై ఎన్.రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు డి.నాయక్, కార్యదర్శి దొరబాబు, కోశాధికారి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. స్థానిక ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏడీఈ కొత్తపల్లి రాంబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేదలకు వస్త్రదానం చేశారు. ఏఈ రమేష్‌కుమార్ పాల్గొన్నారు. స్థానిక నీలమ్మ చెరువు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాజప్ప పూలమాల వేసి నివాళులు అర్పించారు. బళ్ల మార్కెట్ సెంటర్‌లో ఆలిండియా మాదిగ డెవలప్‌మెంట్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కాపవరపు కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాసు ఆధ్వర్యంలో వేరు వేరుగా జయంతి వేడుకలు జరిగాయి.

సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు



సామర్లకోట 31వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన దొరబాబు

- ఎన్నికల ప్రచారంలో దవులూరి దొరబాబు
- 31వ వార్డులో విస్తృత ప్రచారం

సామర్లకోట: సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం 31 వార్డులో కౌన్సిలర్లు పాగా సురేష్‌కుమార్, కరణం రాజ్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు మద్దాలి శ్రీను, వార్డు సీనియర్ నాయకుడు వేగి సత్యనారాయణలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగు అడుగునా మహిళలు హారతి పడుతూ దొరబాబుకు స్వాగతం పలికారు. పట్టణ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు హాజరు కావడంతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. దొరబాబు మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేశారన్నారు. పేద ప్రజలకు చేరువగా ఉండే వలంటీర్లపై తెలుగుదేశం నాయకులు కక్ష పెంచుకొన్నారని వారు తెలిపారు. సుమారు 40 ఏళ్ల తరువాత స్థానిక అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు అవకాశం ఇచ్చారని, ఈ మేరకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను తనను ఆశీర్వదించాలని కోరుతూ విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేస్తామని చెప్పారు. స్థానికేతరులకు నియోజకవర్గ సమస్యలపై అవగాహన లేకపోవడం వలన నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలే తమ విజయానికి పునాది అని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఎంపీ అభ్యర్థి సునీల్‌కు ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థికి ఒక ఓటు వేయాలని దొరబాబు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోజెస్, పార్టీ కార్యదర్శి రాష్ట్ర ఆవాల లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ



సామర్లకోట జగ్గమ్మగారిపేటలో నిర్మించిన రామాలయం

సామర్లకోట: స్థానిక జగ్గమ్మగారిపేట శెట్టిబలిజపేటలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సోమవారం హనుమాన్, లక్షణ, సీతా సమేత కల్యాణ కోదండ రామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహిస్తామని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం స్వామివారి ఊరేగింపు, సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠాపన, కుంభపూజ, పంచాశయ్యాదివాసం, హోమాలు, చతుర్వేద పారాయణ నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

ప్రజాదరణే వైఎస్సార్ సీపీ బలం

- ఆ పార్టీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత
- తాటిపర్తిలో ఎన్నికల ప్రచారం



తాటిపర్తిలో మహిళలతో ముచ్చటిస్తున్న వంగా గీత



తాటిపర్తిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వంగా గీత, తదితరులు

పిఠాపురం: ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన, ఆదరణే తమ పార్టీ బలమని వైఎస్సార్ సీపీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అన్నారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఇప్పటివరకూ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అడుగడుగునా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నినాదాలు చేశారు. అందరితో మమేకమైన ఆమె వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అందరికీ అందుబాటులో ఉండే తనకు అవకాశం కల్పించాలని, మీ ఇంటి మనిషిగా, పిఠాపురం ప్రజల ఆడపడుచుగా అందరికీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలుకుతుంటే ఆమె వారిని ఆప్యాయంగా పలకరించి అక్కున చేర్చుకుని వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ముందుకే పాలన తీసుకువచ్చి, సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్లకే చేర్చుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లిన ఆమె ఇప్పటివరకూ తాను పిఠాపురం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా బుల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ నేమాది ఆదివిష్ణు, వైస్ సర్పంచ్ దాసం వెంకటేష్, ఎంపీటీసీ గుండవరపు నూకరాజు, జెడ్పీటీసీ ఉలవకాయల నాగలోవరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అరిగెల రామయ్యదొర, కడింశెట్టి భాస్కరరెడ్డి, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడు, మీ అందరివాడు నా భర్తను గెలిపించండి

పెద్దాపురం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి దొరబాబు సతీమణి చంద్రకళ



పెద్దాపురంలో తన భర్త దొరబాబుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న చంద్రకళ

పెద్దాపురం: మీలో ఒక్కడూ, నిత్యం మీతో ఉండే మీ అందరి వాడు, నా భర్తను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ కోరారు. పెద్దాపురం పట్టణంలో 10వ వార్డులో ఆమె, చిన్న కుమార్తె హారిక, అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల లక్ష్మీరాజేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఆ వార్డు కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కర్, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, పార్టీ మహిళా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో దఫా వైఎస్సార్ సీపీ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌కు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు. సీనియర్ నాయకులు కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, తాడి రాజశేఖర్, కౌన్సిలర్లు విడదాసరి రాజా, టౌన్ అధ్యక్షుడు కాపగంటి కామేశ్వరరావు, ఇడుసుమల్ల సాయి, తాడి కస్తూరి, కుంచే అమరావతి, మడికి సోనీ పాల్గొన్నారు.

నేడు పెద్దాపురం మండల సమావేశం

పెద్దాపురం: పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.ఉషారాణి తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన మండల సమావేశం ఉంటుందన్నారు. గౌరవ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

వైభవంగా విగ్రహాల ఊరేగింపు

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడ శివారు నాయకర్ కాలనీలో సీతారాముల ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం సీతారాముల కల్యాణం, మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.